ఇంకుడుగుంతల నిర్మాణాలకు శ్రీకారం

- గ్రామాల్లో అవగాహన
- పనులు ప్రారంభించిన అధికారులు, నాయకులు

తానూరు: మండలంలోని 31 పంచాయతీల్లో 465 ఇంకుడుగుంతల నిర్మాణ పనులు చేపట్టినట్లు ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఎల్విలో చేపట్టిన పనుల్లో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రావ్, ఎంపీవో మోహన్‌సింగ్, ఏపీవో గంగాధర్, బీఆర్‌ఎస్ నాయకులు పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, టీఏలు రమణగౌడ్, పోశెట్టి, ప్రజాప్రతినిధులు, ఎఫ్‌ఏలు ఉన్నారు.
భైంసారూరల్: మండలంలోని పేండ్‌పెల్లి గ్రామంలో సోమవారం ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభించారు. వారి వెంట ఈజీఎస్ ఏపీఓ శివలింగం, తదితరులున్నారు.
సోన్: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడుగుంతలు నిర్మించాలని జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి సుధీర్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గంజాల్ గ్రామ ప్రాథకోన్నత పాఠశాలలో ఇంకుడుగుంత నిర్మాణపనులను ఎంపీడీఓ మోహన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో ఖలీల్ హైమద్, ఏపీవో మంజులారెడ్డి, ఏపీఎం గంగామణి, కార్యదర్శి సుర్జిత్ రెడ్డి, సంధ్య నవీన్ తదితరులున్నారు.
లక్ష్మణచాంద: వర్షపుబొట్టు–ఒడిసి పట్టు కార్యక్రమంలో భాగంగా లక్ష్మణచాంద ఐకేపీ కార్యాలయ ఆవరణలో ఇంకుడుగుంత నిర్మాణ పనులను ఎంపీపీ అడ్వాల పద్మ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరుద్దీన్, ఏపీవో ప్రేమల, ఏపీఎం వాణిశ్రీ, ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి, సూపర్‌వైజర్ భాగ్యవతి పాల్గొన్నారు.
సారంగపూర్: మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో 480 ఇంకుడుగుంతల నిర్మాణాలను ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీఓ తిరుపతిరెడ్డి, సర్పంచ్ సుజాత తదితరులు ఉన్నారు.
ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లిలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఎంపీపీ మోహిద్ ప్రారంభించారు. ఎంపీడీవో మల్లేశ్, ఎంపీవో చంద్రశేఖర్, వెంకాగౌడ్, విజయ్, శంకర్ తదితరులు ఉన్నారు.
కుంటాల: భూగర్భజలాలను పెంపొందించేందుకు ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలని ప్రత్యేకాధికారి మసార్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా 15 గ్రామపంచాయతీల్లో 225 ఇంకుడుగుంతల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం, సర్పంచ్ సమత, జిల్లా ప్లాంటేషన్ ఆఫీసర్ రఫీక్‌హైమద్, ఏపీవో నవీన్, ఏపీఎం భోజన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద, రాజబాపు తదితరులున్నారు.
నర్సాపూర్(జి): వర్షపు నీటిని ఒడిసిపట్టి.. తమ ఇంటి ఆవరణలో ఇంకుడుగుంత నిర్మించుకొని అందులోకి ఇంకేలా చూడాలని సర్పంచ్ రాంరెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం వర్షపు బొట్టు–ఒడిసిపట్టు (రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్)లో భాగంగా ఇంకుడు గుంత నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్, ఎంపీడీఓ అల్లాడి వనజ, తహసీల్దార్ శ్రీకాంత్, ఏపీఓ సుగుణ, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు కొండ్ర రమేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనీదేవి, ఐకేపీ సీసీ ముత్యం పాల్గొన్నారు.
కడెం: ఇంకుడుగుంతల నిర్మాణంతో భూగర్భజలాలు పెరుగుతాయని అదనపు డీఆర్డీఏ గోవిందరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ, తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద రూఫ్‌వాటర్ స్ట్రక్చర్ నిర్మాణాలను ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, ఏపీఎం రాజారాం, ఏపీవో జయదేవ్ ఉన్నారు.



సోన్: గంజాల్‌లో నిర్మాణం పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సుధీర్‌కుమార్


లక్ష్మణచాందలో పనులు ప్రారంభంలో ఎంపీపీ పద్మ


తానూరు: ఎల్విలో ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్..


కడెంలో పనులు ప్రారంభిస్తున్న అధికారులు

క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి సాయం


ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ గ్రామానికి చెందిన ముత్తన్న అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ముత్తన్నతో కలిసి వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005–06లో పదో తరగతి చదివిన మిత్రులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తలో కొంత జమ చేసి మొత్తం రూ.45,500 ముత్తన్న కుటుంబసభ్యులకు అందజేశారు. రాజశేఖర్, సంతోష్, బాబు, రాజు, సాయారెడ్డి, నవీన్, శ్రీనివాస్, రాకేశ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

ఏరియాస్పత్రిలో పండ్ల పంపిణీ

భైంసాటౌన్: తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని భైంసా ఏరియాస్పత్రిలో సోమవారం రోగులకు పండ్ల పంపిణీ చేపట్టారు. విద్యార్థుల సమస్యలపై పోరాటంతోపాటు సమాజ సేవలో టీజీవీపీ ముందుంటుందని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శ్రీనివాస్, సంతోష్, తదితరులున్నారు.

'జీవో రద్దు చేయాలి'

లక్ష్మణచాంద: వీఆర్‌ఏలను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నం.81ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల ఇనదార్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ఏళ్లుగా రెవెన్యూ సేవకులు, ఇనదారులుగా పని చేశామన్నారు. ప్రభుత్వం వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించి.. తమకు అన్యాయం చేసిందన్నారు.

కార్మిక సదస్సుకు తరలిరండి

లక్ష్మణచాంద: హైదరాబాద్‌లో ఈనెల 4న జరిగే కార్మిక సదస్సుకు కార్మికులు తరలి రావాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గంగన్న అన్నారు. సోమవారం మండలంలోని వడ్యాల్‌లో బీడీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కవిత, ముత్తవ్వ, లక్ష్మి, ఆశవ్వ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

కుభీర్: మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన సీసీరోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించడంతో దెబ్బతిన్నాయని పలువురు కుభీర్ గ్రామస్తులు సోమవారం కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. నాసిరకం ఇసుక వినియోగించడం, క్యూరింగ్ సరిగా చేయకపోవడం వంటి సమస్యల కారణంగా రెండు నెలలకే ధ్వంసం అయ్యాయని వివరించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు సాప పండరి, ఎన్నీల నాగేందర్, ఉమ్మే భూమేశ్, జావెద్‌ఖాన్ ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం ఇస్తున్న తపస్ నాయకులు

నిర్మల్‌రూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తపస్ ఆధ్వర్యంలో నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మాట్లాడారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించి గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇప్పించాలన్నారు. అశోక్, సాయన్న పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

కుభీర్: మండల కేంద్రం పక్కన మైసమ్మ చెరువు కట్టను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం రైతులు తహసీల్దార్ విశ్వంభర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఆ చెరువు భూమి సాగు చేస్తున్న ఓ రైతు మే నెలలో పొక్లెయిన్ సాయంతో కట్టను తొలగించి వ్యవసాయ భూమిగా మార్చుకున్నాడని పేర్కొన్నారు. దీంతో ఇటీవలి వర్షాలకు కట్ట తెగి 60 మంది రైతులకు చెందిన 150 ఎకరాల్లో పంటలు దెబ్బతినట్లు తెలిపారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోని కట్టను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో బోయిడి రాజేశ్వర్, కొండన్ పోతన్న, ప్యాట దేవన్న, గూండ్ల దత్తాత్రి, సందీప్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

సన్మానం

ఖానాపూర్: ఖానాపూర్ సీఐ డి.మోహన్‌ను పలువురు నాయకులు సోమవారం వేర్వేరుగా సన్మానించారు. హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాకాల రాంచందర్, పెంబి సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు పూర్ణ చందర్ గౌడ్, అడిదెల రాజన్న మొక్క అందజేశారు. పట్టణంలోని మొగల్‌పురా సొసైటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాన్సన్ యువసేన సభ్యులు సన్మానించారు.

ప్రాసీడింగ్ అందజేత

లోకేశ్వరం: మండలంలోని హద్‌గాం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు జెడ్పీ నిధులు రూ.1.50లక్షలు మంజూరయ్యాయి. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిధుల ప్రాసీడింగ్‌ను హద్‌గాం గ్రామస్తులకు జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అందజేశారు. సర్పంచ్ వెంకట్‌రావు, కపిల్, బండి ప్రశాంత్, సుధీర్‌రెడ్డి, భీంరావు, దిలీప్, సాయినాథ్ ఉన్నారు.

ఎల్‌ఈడీ బల్బులతో ఆదా

ముథోల్: ఎల్‌ఈడీ బల్బుల వినియోగంతో విద్యుత్‌ను ఆదా చేయవచ్చని ముథోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ అన్నారు. సోమవారం ముథోల్‌లో తెలంగాణ పునరుత్పాదక ఇంధనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు షైన్ ప్రోగ్రాంలో భాగంగా ఎల్‌ఈడీ బల్బుల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజు, మహేశ్, జమీల్, స్థానికులు తదితరులున్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

లక్ష్మణచాంద: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మండలాధ్యక్షుడు గోవర్ధన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చింతల్ చాంద గ్రామంలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్‌లు ముత్యంరెడ్డి, రవి, రంజిత్, వెంకట్‌రెడ్డి, చిన్నయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నపూజ

కుంటాల: కుంటాలలోని మహాదేవుడి ఆలయంలో శివప్రసాద్ ఆధ్వర్యంలో అన్నపూజ నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఉమామహేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్

- సోన్ సీఐ నవీన్‌కుమార్

మామడ: గ్రామాల్లో నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్(కార్డన్‌సెర్చ్) నిర్వహిస్తున్నట్లు సోన్ సీఐ నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నల్దుర్తి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని బైక్‌లు, ట్రాక్టర్లు, ఆటోల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సీఐ సూచించారు. రోడ్లపై కేజ్‌వీల్స్‌తో కూడిన ట్రాక్టర్లు నడుపవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యూలోలంలో కార్డన్‌సెర్చ్

దిలావర్‌పూర్: ప్రజలందరూ భద్రతపై దృష్టి సారించాలని నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని న్యూలోలంలో సోమవారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో సరైన ధ్రువపత్రాలు లేని.. చలాన్లు ఉన్న 72 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. పలు వాహనాలను సీజ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. స్థానిక ఎస్సై గంగాధర్, నర్సాపూర్ ఎస్సై రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నాపూర్‌లో..

కడెం: ప్రజల భద్రత కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని సీఐ మోహన్ అన్నారు. సోమవారం మండలంలోని కన్నాపూర్‌లో తనిఖీలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. నేరాలు జరిగినపుడు 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. ఎస్సైలు రాజు, ప్రభాకర్‌రెడ్డి, రజనీకాంత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.


నల్దుర్తిలో మాట్లాడుతున్న సీఐ నవీన్‌కుమార్

వాహనాల తనిఖీ

కుంటాల: వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అర్లి(కే) క్రాస్‌రోడ్డు వద్ద 61వ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా నిబంధనలు పాటించని పలువురికి జరిమానాలు విధించారు. వారి వెంట ఏఎస్సైలు దేవ్‌రావు, రాందాస్ తదితరులున్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

ఖానాపూర్: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆర్.శంకర్ అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా పార్కులో సోమవారం స్థానికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచితులు ఫోన్ చేసి ఓటీపీ, బ్యాంకు వివరాలు అడిగితె చెప్పవద్దని సూచించారు. పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సైలెన్సర్లు మారిస్తే చర్యలు


మాట్లాడుతున్న నిర్మల్ పట్టణ సీఐ పురుషోత్తం

నిర్మల్‌టౌన్: ద్విచక్రవాహనాలకు సౌండ్ వచ్చేలా సైలెన్సర్లను మారిస్తే చర్యలు తీసుకుంటామని నిర్మల్ పట్టణ సీఐ పురుషోత్తం హెచ్చరించారు. పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాల్లేని 55 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డయల్ 100,1930 నంబర్లపై అవగాహన కల్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మైనర్ల చేతికి వాహనాలిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న 22మందికి రూ.500 తో డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుక్ చేయించారు. సైలెన్సర్లు మార్చిన ద్విచక్ర వాహనాలను ఆర్టీవోకు అప్పగించారు. ఇందులో పట్టణ ఎస్సై లింబాద్రి, ట్రాఫిక్ ఎస్సైలు రాజశేఖర్, దేవేందర్, పలువురు సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వం తక్షణసాయం ప్రకటించాలి

భైంసాటౌన్: సిరాల చెరువుకు గండి పడి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణసాయం ప్రకటించాలని కిరణ్ ఫౌండేషన్ చైర్మన్ డా కిరణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సిరాలలో బాధిత రైతులను పరామర్శించి భైంసాలో మాట్లాడారు. ఫౌండేషన్ సభ్యులు, మున్నూరుకాపు మిత్రమండలి సభ్యులు తదితరులున్నారు.
భైంసాటౌన్: మండలంలోని హంపోలిలో వర్షాలకు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.రాజు డిమాండ్ చేశారు. సోమవారం భైంసా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. విఠల్, సాయినాథ్, సాయి, ముత్తన్న, తదితరులు ఉన్నారు.
తానూరు: మండలంలోని బోల్సా వరద బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్ అన్నారు. సోమవారం బోల్సా గ్రామంలో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఇళ్లలో వరద చేరి నిత్యావసర సరుకులు తడిసిపోయి వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సరుకులను పంపిణీ చేశారు కానీ భరోసా ఇవ్వలేదన్నారు. వారి వెంట టీజేఎస్ నాయకులు ఉన్నారు.
కడెం: కడెం ప్రాజెక్ట్ వరదలతో భూములు దెబ్బతిన్న రైతాంగానికి ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏఐసీసీ రిసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి నిరసన దీక్ష చేపట్టారు. వరదలతో మండలంలోని పాండ్వపూర్ తదితర గ్రామాల రైతుల భూములు సాగుకు పనికి రాకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ నాయకులు శంతన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, రహీం, సత్యం, శంకర్, సలీం, తదితరులు ఉన్నారు.

పంటల వివరాలు నమోదు

భైంసారూరల్: ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని ఇలేగాం, సిరాల గ్రామాల్లో పంటలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. సోమవారం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్ట పోయినవారి వివరాలు నమోదు చేసుకున్నారు. సిరాల ప్రాజెక్టు ఆయకట్ట తెగిపోవడంతో నష్టపోయిన పంటలపై సర్వే జరిపారు. ఏఈఓలు యోగేశ్, నారాయణ, సర్పంచు ముత్యం, రైతులు ఉన్నారు.


వివరాలు నమోదు చేసుకుంటున్న ఏఈఓ యోగేశ్

ఆందోళన వద్దు.. అండగా ఉంటాం

- మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ గండ్రత్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందవద్దని.. అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఏజెండా అంశాలపై చర్చించారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, డ్రైయినేజీలను తిరిగి నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి పర్యటించామన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

అప్రమత్తంగా ఉండాలి..

రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు ఉన్నాయని.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తితే మున్సిపల్ కార్యలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 79933 96793 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. 24 గంటలు మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. సమావేశంలో కమిషనర్ సీవీఎన్ రాజు, డీఈ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ ఈశ్వర్, పక్కన కమిషనర్

'అర్హులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం'

ఖానాపూర్: సీఎం కేసీఆర్ పాలనలో అర్హులకు అన్యాయం చేసి అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారని ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ధర్నా చేస్తున్న పేదలకు మద్దతుగా బైఠాయించి మాట్లాడారు. విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయకుంటే ఈనెల 3న కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయిని సంతోష్, ఆకుల శ్రీనివాస్, తోకల బుచ్చన్న, డి.మల్లయ్య, లాండేరి కిషన్, ఆనంద్, మహేందర్, రాము, భూమన్న, సుధాకర్, గడ్డం రవీందర్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అక్రమ కేసులు సరికాదు..

అనర్హులకు ఇళ్లను కేటాయించారని ఆందోళన చేస్తే పోలీసులు తమపై అక్రమ కేసులు నమోదు చేశారని బాధితులు వాపోయారు. మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో సీఐ మోహన్, ఎస్సై ఆర్.శంకర్‌ను కలిసి విన్నవించారు. 200 మంది ఆందోళన చేస్తే ఏడుగురిపైనే కేసులు చేయడం సరికాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలా నిరసనలు చేపట్టవద్దని సీఐ సూచించారు.


బాధితులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రమేశ్

బాధితుడికి అందుతున్న సాయం

సాక్షి ఎఫెక్ట్..

లక్ష్మణచాంద:మండలంలోని పొట్టపెల్లి (కే) గ్రామానికి చెందిన గుండం రఘు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి దీనస్థితి వివరిస్తూ ఈనెల 30న 'సాక్షి'లో ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. పలువురు దాతలు స్పందించి ఆదివారం రూ.50 వేల వరకు సాయం అందించగా.. సోమవారం మరో రూ.25వేల వరకు అందజేశారు. తహసీల్దార్ కవితారెడ్డి, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్, బాబాపూర్ సర్పంచ్ శ్రీవిద్య, అలిమా, సతీశ్, భూమేశ్, గ్రామస్తులు సాయం అందించారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని బంగల్‌పేట్ ఫీడర్ పరిధిలో 11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. కబూతర్ కమాన్, మోచిగల్లీ, అతర్‌గల్లీ, గాంధీచౌక్, బుధవార్‌పేట్ కాలనీల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.
ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఐబీ వరకు కళాశాల ప్రాంతంలో రోడ్డుకు ఓ వైపు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తిరుపతి ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు మరమ్మతు పనుల దృష్ట్యా ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.
కుభీర్: మండలంలోని కుభీర్, సొనారి సబ్‌స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామలకు మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ అజీజొద్దిన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించే నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు భైంసాలో వర్షావాజ్

తానూరు: పట్టణంలోని నర్సింహా బౌద్ధవిహార్‌లో మంగళవారం భారతీయ బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో వర్షావాజ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సభ జిల్లా అధ్యక్షులు రమేశ్‌బాబు వాగ్మారే ఓ ప్రకటనలో తెలిపారు. గ్రా మాల అధ్యక్షులు, కార్యకర్తలు రావాలని కోరారు.

నేడు విద్యుత్ కార్యాలయం ముట్టడి

ఖానాపూర్: అప్రకటిత కరెంట్ కోతలను నిరసిస్తూ మంగళవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముట్టడించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దయానంద్, షబ్బీర్‌పాష తెలిపారు. సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముట్టడి కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేశ్ తదితరులు ఉన్నారు.

ఏటీఎంలో డబ్బులు తీసుకోని వ్యక్తి సంప్రదించాలి

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ఎమ్మెస్ ఫంక్షన్‌హాల్ వద్ద ఏటీఎం నుంచి డబ్బులు విత్‌డ్రా చేసి.. తీసుకోకుండా వెళ్లిపోయిన వ్యక్తి ఆధారాలతో పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పట్టణ సీఐ పురుషోత్తం అన్నారు. ఎమ్మెస్ ఫంక్షన్‌హాల్ వద్ద ఏటీఎంలోంచి ఓ వ్యక్తి రూ.8వేలు డ్రా చేశాడు. కానీ డబ్బులు కౌంటర్ నుంచి రాకపోవడంతో తిరిగి వెళ్లిపోయాడు. మరో వ్యక్తి డబ్బులు తీసుకునేందుకు ఏటీఎంకు రావడంతో అక్కడ డబ్బులు కనిపించాయి. దీంతో సదరు వ్యక్తి ఆ డబ్బులని తీసుకొచ్చి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అప్పజెప్పారు. పోగొట్టుకున్న వ్యక్తి ఆధారాలతో పోలీస్‌స్టేషన్‌కు రావాలని సూచించారు.

భారీ వాహనాలకు రిఫ్లెక్టర్ ఇన్‌స్టాలేషన్

సోన్:మండలంలోని గంజాల్ టోల్‌ప్లాజా వద్ద ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా భారీ వాహనాలకు రిఫ్లెక్టర్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వాహనదారులకు అవసరమైన టెలిఫోన్ నంబర్లతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. వివిధ వాహనాలకు రిఫ్లెక్ట్ స్టిక్కర్లు అంటించారు. ప్రజాసంబంధాల అధికారి బడుగు స్వామి, పెట్రోలింగ్ బృందం శానం గంగాధర్, రాజ్‌కుమార్, టోల్ సిబ్బంది పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న టోల్ సిబ్బంది

సంక్షిప్త వార్తలు

స్తంభాల పునరుద్ధరణ

కుభీర్: మండల కేంద్రంతోపాటు రాజురా, పార్డి(బి) గ్రామాల్లో కూలిన విద్యుత్ స్తంభాలకు సోమవారం పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఇప్పటివరకు 65 స్తంభాలు, రెండు ట్రాన్స్‌ఫార్మర్లను పునరుద్ధరించినట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ అంజాగౌడ్, లైన్‌మెన్ తైమూర్ తెలిపారు.

అపరిశుభ్రతతో రోగాలు

లక్ష్మణచాంద: పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే వ్యాధుల బారిన పడతామని వైద్యసిబ్బంది పేర్కొన్నారు. డ్రై డేలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో సిబ్బంది పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీవో నసీరుద్దీన్, సిబ్బంది సుగుణ, పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌రాజ్, పంచాయతీ బిల్ కలెక్టర్ వంశీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సమ్మెకు జనసేన మద్దతు

ముథోల్: పంచాయతీ కార్మికుల సమ్మెకు జనసేన ఉమ్మడి జిల్లా నాయకులు సుంకెట మహేశ్‌బాబు మద్దతు ప్రకటించారు. సోమవారం ముథోల్‌లో కార్మికులు చేపట్టిన సమ్మెలో పాల్గొన్నారు.

అవగాహన

భైంసాటౌన్: పట్టణంలోని భట్టిగల్లీ మున్నూరుకాపు సంఘం, పిప్రికాలనీలోని ఎస్సీ వసతి గృహంలో రెవెన్యూ అధికారులు సోమవారం ఈవీఎం, వీవీప్యాట్ ల వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు ప్రాధాన్యత, ఓటు వేయడంపై శిక్షణ కల్పించారు.